
# 7. పొట్టేలు కన్నతల్లి గొర్రె గొర్రె

పాఠం



పొట్టేలు కన్నతల్లి గొర్రె గొర్రె

దున్నపోతు కన్నతల్లి బర్రె బర్రె

ఉమ్మెత్తకాయ తింటె వెర్రె వెర్రె

కాకిరెట్ట మీద పడితె కర్రె కర్రె




మిరపకాయ కొరికితే చుర్రె చుర్రె

బురదలోన కాలు వేస్తె పుర్రె పుర్రె

ముందుపళ్లు ఊడిపోతె తొర్రె తొర్రె

తొర్రి నోట్లొ అంబలిపోస్తె జుర్రె జుర్రె

© SCERT not to be republished



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) వర్షం వస్తే బురదగా ఉంటుంది. నీవెప్పుడైనా బురదలో నడిచావా? అప్పుడు నీకేమనిపించింది?

(ఇ) దున్నపోతుకు కొమ్ములుంటాయా? కొమ్ములుండే జంతువుల పేర్లు చెప్పండి.

(ఈ) మిరపకాయతో ఏమేమి చేస్తారు?

(ఉ) తింటే కారంగా ఉండేవాటి పేర్లు చెప్పండి?

(ఊ) గేయాన్ని పొడిగించండి.

మిరపకాయ కొరికితే చుర్రే చుర్రే

చింతకాయ తింటే................................

కాకరకాయ తింటే................................

.................................................

.................................................





## చదవండి

(అ) గొర్రే గొర్రే, బర్రే బర్రే లాంటి ప్రాసపదాలు గేయంలో ఏమేమి ఉన్నాయో వాటిని గుర్తించి కింద గీత గీయండి.

(ఆ) కింది పదాలను తప్పులు లేకుండా చదవండి.


| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | కర్ర | - | తొర్ర | 7. | అన్న | - | వెన్న |
| 2. | బొర్రాగుహలు | - | ఎర్రావు | 8. | చిన్ని | - | పిన్ని |
| 3. | మర్రి | - | జెర్రి | 9. | కన్ను | - | జున్ను |
| 4. | బర్రె | - | గొర్రె | 10. | వెన్నెల | - | చిన్నెలు |
| 5. | గుర్రం | - | మొహర్రం | 11. | చిన్నారి | - | పొన్నారి |
| 6. | కుర్రవాడు | - | బుర్రకథ | 12. | అన్నెం | - | పున్నెం |

© SCERT not to be republished

(ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలో తేడాలు గుర్తిస్తూ చదవండి.


| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | కనతల్లి | – | కన్నతల్లి | 4. | మరి | – | మర్రి |
| 2. | జురె | – | జుర్రె | 5. | గనేరు | – | గన్నేరు |
| 3. | అనం | – | అన్నం | 6. | గొరె | – | గొర్రె |

(ఈ) కింది వాక్యాలను ధారాళంగా చదవండి.



1. వెంకన్న వెన్న తిన్నాడు.
2. మర్రితొర్రలో పావురం ఉంది.
3. కర్రి ఆవుకు చిన్న దూడ పుట్టింది.
4. గిన్నెలో ఆవుపాలు ఉన్నాయి.
5. నిన్న మా అన్న ఊరికి పోయాడు.

(ఉ) కింది వాక్యాలు చదవండి – ఇలాంటివి మరికొన్ని అడగండి.



బల్లి, పిల్లి ఒకటేనా?

పుట్ట, బుట్ట ఒకటేనా?

మర్రి, జెర్రి ఒకటేనా?

వెన్న, జున్ను ఒకటేనా?



## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ్ర | ్రా | | | | | | | | | | | |
| న్న | న్నా | | | | | | | | | | | |

ఉదా : కర్ర

______ ______ ______ ______ ______ ______

______ ______ ______ ______ ______ ______

______ ______ ______ ______ ______ ______

©SCERT not to be republished

(ఆ) కింది పదాలకు సరైన చోట ఒత్తులు చేర్చి రాయండి.




1. పూలబుట
2. నలకాకి
3. జునుపాలు
4. గొరెల మంద
5. జీలకర
6. వెనపూస

(ఇ) 'ట్ట', 'ర్రి', 'న్న', 'ల్లి' చివరగా వచ్చే పదాలు రాయండి.


| అట్ట | మర్రి | అన్న | బల్లి |
| --- | --- | --- | --- |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

© SCERT not to be republished

(ఈ) బొమ్మకు తగిన పదాలతో వాక్యాలు రాయండి.

1.  లో  ఉన్నాయి.

2. గాంధీ తాత చేతిలో  ఉంది.


3.  లో  ఉంది.





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఉ) బొమ్మలు ఆధారంగా వాక్యాలు రాయండి.



అనగా అనగా అడవిలో ఒక ................ ఉన్నది.

దానిమీద ..................., .................. ఉన్నాయి.

కాకి ..............తో గూడు ........................

పిచ్చుక పీచుతో .......................... కట్టింది.

ఒకరోజు వాన పడింది. కాకి గూడు .........................

కాకి ................ ఇంటికి పోయింది. పిచ్చుకను ................ అని అడిగింది.

కాకి ...................................................................

.....................................................................

.....................................................................

.....................................................................

.....................................................................


.....................................................................

.....................................................................

.....................................................................

© SCERT not to be republished

# పిచ్చుక - గాలిపటం




చదువు - ఆనందించు




పిచ్చుక పిల్ల తనకు గాలిపటం
కావాలని మారాం చేసింది.




తల్లి ఉల్లిపాయను అడిగి ఉల్లిపొరను
తెచ్చింది.





సాలీడును అడిగి దారం తెచ్చింది.




తుమ్మ చెట్టును అడిగి జిగురు తెచ్చింది.




కొబ్బరి చెట్టును అడిగి
ఈనెలు తెచ్చింది.
గాలిపటం చేసింది.




పిచ్చుక పిల్ల ఆనందంతో
గాలిపటం ఎగరేసింది.

© SCERT to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ